
ఆంజనేయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయకుని లడ్డూను రూ.2 లక్షలకు దక్కించుకున్న ఓబుల్ రెడ్డి


వినాయక భక్త బృందం యువతుల కోలాటం


శ్రీగణేష్ నగర్‌లో.. పూజలో పాల్గొన్న భక్తులు

గంగమ్మ ఒడికి గణనాథుడు

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో మంగళవారం వినాయక నిమజ్జనం వైభవంగా జరిగింది. ఆయా మండల పాల వద్ద ప్రతిష్ఠించిన గణనాథులను ఆయా చెరువుల్లో నిమజ్జనం చేశారు. వినాయకుడి శోభాయాత్రలో భక్తుల కోలాటం ఆకట్టుకుంది. నిమజ్జనానికి ముందు భక్తులు పూజలు నిర్వహించారు.


కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువులో నిమజ్జనం అవుతున్న మూసాపేటలోని భారీ వినాయకుడు, వీక్షించిన వందలాది భక్తులు


సేవాలాల్ నగర్ వినాయకుడి లడ్డూను రూ.9.2 లక్షలకు కైవసం చేసుకున్న పి. రమేష్


భరత్‌నగర్‌లోని రాయలసీమ గ్రౌండ్‌లో లడ్డూను రూ.2. 20 లక్షలకు కైవసం చేసుకున్న నరేందర్ రెడ్డి

లక్షల్లో లడ్డూ వేలం

కూకట్‌పల్లి(జోన్‌బృందం): కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు కావటంతో మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలు మండపాల్లో వినాయక లడ్డూల వేలం పాట నిర్వహించారు. భక్తులు లడ్డూను లక్షల్లో కైవసం చేసుకున్నారు.


హనుమాన్ చౌక్ వీర సావర్కర్ యూత్ లడ్డూను రూ.5 లక్షలకు దక్కించుకున్న కొడిచర్ల నాగయ్య


కూకట్‌పల్లి వినాయక భక్త బృందం లడ్డూను రూ.5.65 లక్షలకు దక్కించుకున్న సందీప్‌రావు


మూసాపేట ముష్కిపేట జనతానగర్ వినాయక లడ్డూను రూ.2.20 లక్షలకు దక్కించుకున్న నవాజ్


మూసాపేట నవయువక యూత్ లడ్డూను 1.72 లక్షలకు కైవసం చేసుకున్న సంతోష్ కుమార్


అంజయ్యనగర్ వినాయకుడి వద్ద చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్


శ్రీ వివేకానందనగర్ సేవా సమితి వినాయకుడి వద్ద అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్ తదితరులు


కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద నిమజ్జనానికి తరలి వచ్చిన గణనాథులు


మూసాపేట భారీ వినాయకుడి వద్ద నిర్వాహకులు, యువకులు


ఐడీఎల్ చెరువు వద్ద భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులు


గణనాథుడిని దర్శించుకున్న బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

చెరువుల వద్ద నిమజ్జన సందడి

ఓల్డ్ బోయిన్‌పల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలు అందుకుంటున్న గణపయ్యలను రోజువారీగా నిమజ్జనం చేస్తు ప్రజలు తమ భక్తిని చాటుకుంటున్నారు. రంగు రంగుల విద్యుత్ దీపాలు, భక్తుల కోలాహలం మధ్య వినాయకుల నిమజ్జనం కనుల పండువగా సాగుతున్నాయి. హస్మత్‌పేట బోయిన్ చెరువుకు వినాయకుల నిమజ్జనం సందర్భంగా పండుగా శోభ సంతరించుకుంది. ఇప్పటి వరకు చిన్న గణపయ్యలు 4 వేల వరకు నిమజ్జనం కాగా.. పెద్ద 2300 వరకు నిమజ్జనం జరిగాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారు జాము వరకు చిన్నవి, పెద్దవి కలిపి మరో 500 వరకు వినాయక నిమజ్జనాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. హస్మత్‌పేట్, అంజయ్యనగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, న్యూ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, మారేడ్‌పల్లి తదితర ప్రాంతాల నుంచి తరలివస్తున్న వినాయకులను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేస్తున్నారు.

ఐడీఎల్ చెరువు వద్ద..

మూసాపేట: కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద వినాయక నిమజ్జన కోలాహలంగా సాగింది. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని పలు రూపాలతో కూడిన వినాయక విగ్రహాలను నిమజ్జనానికి మండప నిర్వాహకులు తరలించారు. భక్తులు వేలాదిగా నిమజ్జనాన్ని చూడటానికి పోటెత్తారు. విద్యుత్, క్రేన్లు, మంచినీరు, టాయిలెట్స్, వైద్య శిబిరం, పార్కింగ్ సౌకర్యం వంటి అన్ని ఏర్పాట్లను అధికారులు కల్పించారు. అన్ని డిపార్టుమెంట్లతో పాటు ట్రాఫిక్, పోలీస్ అధికారుల బందోబస్తు కొనసాగింది. కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువులో సుమారు 6000 వినాయక విగ్రహాలకు పైగా నిమజ్జనం అయ్యాయి


వినాయకుడి నిమజ్జనం

వృద్ధులకు మందుల పంపిణీ


వృద్ధులకు మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తదితరులు

కూకట్‌పల్లి: ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్‌సీ లాబొరెటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, బీజేపీ నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కూకట్‌పల్లి, ఆల్విన్‌కాలనీలోని రాజేశ్వరి వృద్ధుల ఆశ్రమంలో ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌వీఎస్ రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో పూజలు


పూజలో పాల్గొన్న మట్టి వడ్డెర సంఘం ప్రతినిధులు, నాయకులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: మానస సరోవర్ అపార్ట్‌మెంట్ ప్రాంతంలోని ముత్యాల దేవాలయంలో మట్టి వడ్డెర సంఘం ప్రతినిధులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కర్రె జంగయ్య, గడ్డం నర్సింగ్‌రావు, బుర్రి యాదగిరి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ: ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను మంగళవారం జేఎన్‌టీయూ ప్రధాన ద్వారం వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో చల్లా రామకృష్ణా రెడ్డి, స్నేహిత్ రెడ్డి, శివకృష్ణ, చందు, బ్రహ్మం, వంశీ, అశ్రుత్, రోహిత్ రెడ్డి, అరవింద్, షణ్ముఖ్, కళ్యాణ్, సుజయ్ తదితరులు పాల్గొన్నారు.


జేఎన్‌టీయూ ప్రధాన ద్వారం వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఘనంగా విశ్వకర్మ జయంతి

కూకట్‌పల్లి: విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవారం యువ స్వర్ణకార సేవా సంఘం కూకట్‌పల్లి కమిటీ అధ్యక్షుడు విశ్వనాథచారి, ఉపాధ్యక్షులు మహ్మద్ అహ్మద్‌ఖాజ్, జీఎస్. జన విజయ్‌కుమార్, కోశాధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ కాలనీలోని అనూమప టవర్స్‌లో శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ మండపం నిర్మించి అందులో విశ్వకర్మ విగ్రహం ముందు అనేక మంది విశ్వ బ్రాహ్మణులు కుటుంబ సభ్యులతో విశ్వకర్మ పతాక ఆవిష్కరణ గావించి యజ్ఞం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరామోజు శివకుమార్, కంసాలి సంతోష్, శంకర్, ఎస్. సత్యనారాయణ, మాచర్ల మురళీ, సుదర్శనచారి, నరేష్, శివ, రవీంద్ర చారి, శేషచారి పాల్గొన్నారు.

మూసాపేట: మూసాపేటలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, పంచశీల శ్రీనివాస్, సంఘం అధ్యక్షుడు తుంకోజు వీరాచారి, దాసోజు శ్రీనివాస్‌చారి, అశోక్ చారి, వెంకట్ చారి, సోమయ్యాచారి, వేణుబాబు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: ఫిరోజ్‌గూడ కమ్యూనిటీ హాల్‌లో కేరళ విశ్వకర్మ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రచార్య, నిర్వాహకులు పి. రాజన్, ఎంఆర్. జయచంద్ర, రవి, అభిలాష, అనిష్, అజ్జి మాధవన్, శిధర్, ఉన్నికృష్ణన్ పాల్గొన్నారు.


ఫిరోజ్ గూడ కమ్యూనిటీ హాల్‌లో..

ఓల్డ్ బోయిన్‌పల్లి: భవానీనగర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రామలింగాచారి, బండోజ్ సాయనచారి, రవి శంకరాచారి, శ్రీశైలం చారి, రమేష్‌చారి, కనకచారి, సింహంచారి తదితరులు పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ తదితరులు


భాగ్యనగర్ కాలనీలో జయంతి వేడుకల్లో శ్రీరామోజు శివకుమార్, నాయకులు


పూజలు చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తదితరులు

గణనాథుడిని దర్శించుకున్న ఎంపీ

● లక్కీ డ్రా బహుమతుల ప్రదానం

ఓల్డ్ బోయిన్‌పల్లి: అంజయ్యనగర్‌లో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఎంపీ ఈటల రాజేందర్, శ్రీ చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్, కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు ద్విచక్ర వాహనంతో పాటు సైకిల్, 12 మందికి మిక్సీ గ్రైండర్స్, సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. కార్యక్రమంలో నరేందర్‌గౌడ్, నర్సింగ్‌రావు, సత్యనారాయణ, బుర్రి యాదగిరి, యూత్ సభ్యులు ఫిరోజ్, అంజి, సాయికుమార్, మహేష్‌యాదవ్, కనకరాజుయాదవ్, మంద మధుకర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


లక్కీ డ్రాను తీస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుకు నిరసనగా క్షీరాభిషేకం

ఓల్డ్ బోయిన్‌పల్లి: సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటును నిరసిస్తూ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చోట రాజీవ్‌గాంధీ విగ్రహం ఎందుకని ప్రశ్నించారు. కార్యక్రమంలో మన్నే ఉదయ్‌కుమార్ యాదవ్, పోచయ్య, గణేష్, మేకల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.


క్షీరాభిషేం చేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్ తదితరులు


మూసాపేటలోని ఇంద్రప్రస్థ నివాస సముదాయంలో రూ.2.50 లక్షలకు లడ్డూను దక్కించుకున్న ప్రసన్న, సంపత్ దంపతులు

జాతీయజెండా రెపరెపలు


జాతీయ జెండా ఎగరవేసిన బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి కాంతారావు, కార్యకర్తలు

కూకట్‌పల్లి(జోన్‌బృందం): కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో మంగళవారం జాతీయ జెండా రెపరెపలాడింది. ఆయా పార్టీల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం, జాతీయ సమైక్యత దినం, ప్రజాపాలన దినం సందర్భంగా నాయకులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో కొనసాగిందన్నారు. వల్లభాయ్ పటేల్ చొరవ, సాయుధ పోరాటంతో 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందన్నారు.


జోనల్ కార్యాలయంలో .. జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, అధికారులు


గోవింద్ హోటల్ చౌరస్తా తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి


జెండాను ఆవిష్కరించిన మూసాపేట కార్పొరేటర్ మహేందర్ తదితరులు


పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఐ ముత్తు


మూసాపేట చౌరస్తాలో..జాతీయ జెండాను ఎగరవేసిన రిటైర్డ్ ఎంఈఓ ఆంజనేయులు


కార్యాలయంలో జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ